బీరం లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

బీరం లక్ష్మారెడ్డికి మాజీ మంత్రుల పరామర్శ

వనపర్తి టౌన్ /పాన్‌గల్ ఫిబ్రవరి 22 : కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి లక్ష్మారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాశ్‌రావు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, పెంట్లవెల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్, సురేందర్ గౌడ్, అశోక్, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రతి పల్లెలో ప్రగతి పరిఢవిల్లాలి

మార్లబీడులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండ్లతో స్థానిక ప్రజాప్రతినిధులు

- **ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి**

ధరూరు, ఫిబ్రవరి 22 : ప్రతి పల్లెలో ప్రగతి పరిఢవిల్లేలా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ధరూరు మండలంలోని మార్లబీడు గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, డీవై రామన్న, రాఘవేంద్రరెడ్డి, ఆనంద్‌రెడ్డి, చంద్రశేఖర్, మహబూబ్, హన్మంతురెడ్డి, సురేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్‌స్టేషన్ ప్రారంభం

గద్వాల, ఫిబ్రవరి 22 : కేటీదొడ్డి మండలంలోని మల్లాపురం తండా సమీపంలో సిద్దోనిపల్లి గ్రామంలో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్‌ను శనివారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సిద్దోనిపల్లి సమీపంలో నిర్మించిన 33/11కేవీసబ్‌స్టేషన్ రూ.83లక్షలతో నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం గద్వాల నియోజకవర్గానికి కొన్ని సబ్‌స్టేషన్లు మంజూరు చేసిందని వాటికి త్వరలో భూమిపూజ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, రాజశేఖర్, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, చక్రధర్‌రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

మల్దకల్, ఫిబ్రవరి 22 : మండలంలోని కుర్తిరావుల చెర్వు గ్రామానికి రూ.2.48 కోట్లతో నూతనంగా 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మంజూరు చేయించాడు. ఈ సందర్భంగా గ్రామానికి రైతులు నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం రైతులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, రమేశ్ నాయుడు, నర్సింహా రెడ్డి, కిరణ్, వెంకట్ రెడ్డి, నల్లారెడ్డి, నాగన్న గౌడ్, లోకేశ్‌గౌడ్, కృష్ణ, చింతన్న పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెవెన్యూ ఉద్యోగి మృతి

బోయ రాముడు(ఫైల్)

గట్టు, ఫిబ్రవరి 22 : విద్యుదాఘాతంతో రెవెన్యూ ఉద్యోగి మృతి చెందిన ఘటన మండలంలోని గంగిమాన్ దొడ్డిలో శనివారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోయ రాముడు వీఆర్‌ఏగా గట్టులో పనిచేసి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై ధరూర్‌కు బదిలీ అయి అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో రాముడు గ్రామంలో ఇంటి నిర్మాణాన్ని ఇటీవలే ప్రారంభించారు. ఇందులో భాగంగా బేస్‌మెంట్‌కు క్యూరింగ్ చేయడానికి ఉపక్రమించాడు. మోటార్‌ను ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతం గురై కొంత దూరంలో పడిపోగా తలకు బలమైన గాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు, స్థానికులు ఆయనను గద్వాల ఏరియా దవాఖానకు తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాముడుకు భార్య పద్మమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గద్వాల రూరల్, ఫిబ్రవరి 22 : గట్టు మండలంలోని గంగిమన్‌దొడ్డి గ్రామానికి చెందిన రాముడు శనివారం ఉదయం విద్యుదాఘాతంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకురాలు బాసు శ్యామల ప్రభుత్వ దవాఖానకు చేరుకొని భౌతికకాయాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అక్కడే ఉన్న తాసీల్దార్‌తో మాట్లాడి బాధిత మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, ఆయన ఉద్యోగాన్ని తన భార్యకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీరాములు, తిరుమలేశ్, గంజి పేట రాజు, ముని మౌర్య, ఎండీ మాజ్, నర్సింహులు, ఆంజనేయులు, కామేశ్ పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకురాలు బాసు శ్యామల

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥ప్ర॥ 8686166354, 7842520780.
NT-MBNR

WANTED

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆయిల్‌పాం సాగుని పెంచాలి

- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 22 : దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్థాయికి ఎదిగేందుకు అత్యధికంగా ఆయిల్ పాం సాగుని పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అబ్కారీ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రియునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీకి మంత్రులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడూతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందే పంట ఆయిల్ పాం సాగు మాత్రమేననన్నారు. ఆయిల్ పాం సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు రూ.51వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఆయిల్ పాం కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకొని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొను గోలు చేసుకుంటారన్నారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్‌లో టన్నుకు రూ.20,487ధర ఉందని చెప్పారు. పామా యిల్ కంపెనీని ఆగస్టు 15నాటికి పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా బీచుపల్లి వద్ద ఉన్న వేరుశనగ కంపెనీకి మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే ఏడాదిలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ పామాయిల్ కంపెనీ త్వరలోనే నిర్మాణం పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రియునిక్ సంస్థను కోరారు. అనంతరం ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సంకిరెడ్డిపల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడు తూ జిల్లాలో 1680మంది రైతులు 5500 ఎకరా ల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అ నంతరం వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యానవన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, అయిల్‌ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పీఏ సీఎస్ చైర్మన్లు, , అధికారులు , రైతులు పాల్గొన్నారు.

పెబ్బేరులో శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల

గోదాంల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

పెబ్బేరు, ఫిబ్రవరి 22 : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పెబ్బేరులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.5.50కోట్లతో నిర్మించబోయే 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంకు, రూ. 44లక్షలతో నిర్మించనున్న మార్కెట్ కార్యాలయ అదనపు భవనానికి, రూ. 3కోట్లతో మరమ్మతులు చేయనున్న అగ్నిప్రమాదానికి గురైన గోదాంకు శంకుస్థాపనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదిని, వైస్‌చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, నాయకులు అక్కి శ్రీనివాస గౌడ్ పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంబర్‌కు శంకుస్థాపన

పెద్దమందడి, ఫిబ్రవరి 22 : మండలంలోని వెల్టూరులో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శనివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. త్వరలోనే హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అనంతరం గ్రామంలో చేనేత జౌళి పరిశ్రమను మంత్రులు పరిశీలించారు. జాతీయ రహదారి నుంచి మండలకేంద్రానికి వేసే రహదారిపై మూడు వంతెనల నిర్మాణాల కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హార్టికల్చర్ కళాశాల సమీపంలో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మానవపాడు, ఫిబ్రవరి 22: బండల లోడ్ వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి కంటైనర్ ఢీకొన్న ప్రమాదంలో ట్రాక్టర్ ఉన్న వ్యక్తి కిందపడి మృతి చెందిన ఘటన 44వ జాతీయ రహదారిపై జల్లాపురం గ్రామ శివారులో చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రకాంత్ కథనం ప్రకారం కర్నూల్ జిల్లా బేతంచర్ల నుంచి బండల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను బెంగుళూరు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కంటైనర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బేతంచర్ల మండలం, గోర్లగుట్ట గ్రామానికి చెందిన బాబు (35)కు గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

సీజ్ చేసిన ఇసుక వేలం

పెబ్బేరు, ఫిబ్రవరి 22 : పెబ్బేరు మండలంలో ఇటీవల సీజ్ చేసిన ఇసుకను శనివారం అధికారులు వేలం వేశారు. పలు గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 546 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్న అధికారులు తాసీల్దారు కార్యాలయంలో వేలం నిర్వహించారు. ఒక ట్రాక్టర్ నిర్ణీత ధరగా రూ.1800గా నిర్ణయించగా, వనపర్తి మండలం నాగవరానికి చెందిన నరేశ్ అనే వ్యక్తి రూ.1822వేలం పాడి దక్కించుకున్నారు. తాసీల్దారు లక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, ప్రభుత్వ నిర్ణీత ధర ఎక్కువగా ఉందని కొందరు ఇసుక కాంట్రాక్టర్లు నిరసన వ్యక్తం చేశారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

రాజోళి, ఫిబ్రవరి 22 : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగు నీటిఎద్దడి లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని జిల్లా మిషన్ భగీరథ వనపర్తి సర్కిల్ ఎస్ఈ వెంకటరమణ, గద్వాల్ మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తాగునీటి పథకం స్కీమ్‌ను జిల్లాఅధికారులు పరిశీలించారు. భగీరథ నీటి విడుదలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపెద్దలు అధికారులను భగీరథ నీటి విడుదల ఆపుతారా అని అడగగా అలాంటిది ఏమిలేదని, అవసరమైతే ఇక్కడి రాజోళి స్కీమ్ ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ పరమేశ్వరి, ఎంబీడీ ఈఈ వెంకట్రాంనాయక్, అలంపూర్ డివిజన్ ఎంబీ ఇంట్రా శ్రీనివాస్, డీసీవో రామాంజేయులు, ఏఈఈ ఎంపీడీవో ఖాజ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామస్తులు గోపాల్, గంగిరెడ్డి, దస్తగిరి, హసన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్

ఎడ్యుకేషన్ టూర్‌లో విద్యార్థులకు అటవీశాఖ గురించి వివరిస్తున్న అధికారులు

గట్టు, ఫిబ్రవరి 22 : అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీదొడ్డి, గద్వాల మండలంలోని 120మంది విద్యార్థులను వనదర్శిని కార్యక్రమంలో భాగంగా ముస్లంపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుమలత, సెక్షన్ అధికారి మన్యమయ్య, సెక్షన్ అధికారిణి ప్రసూన, సిబ్బంది అటవీశాఖ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అడవులు వాటి ప్రాముఖ్యత అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.

పూర్వ పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మేళనం

పెబ్బేరు, ఫిబ్రవరి 22 : పెబ్బేరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగిన విద్యార్థులంతా కలుసుకొని వేడుక నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రటరీ ఏకే శ్రీకాంత్ హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయచంద్ర, అధ్యాపకులు దశరథ్ నాయక్, రంగస్వామి, అనిత, అనిల్, గౌతమ్, చిన్నబాబు, క్రాంతి, తిరుపతి, సుధ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో కలుసుకున్న విద్యార్థులు

సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి

- **జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్**

గద్వాల, ఫిబ్రవరి 22 : రాబోయే వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లావ్యాప్తంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో మండలాల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో మున్సిపల్ పరిధిల్లో నీటి సరఫరాను మెరుగుపర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నీటికొరత ఏర్పడినట్లైతే తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం నీటి సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా ప్రభావితంగా కొనసాగేలా వాటర్ సప్లై ఏహెచ్ఎస్ఆర్, సింగిల్‌చేతి పంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. అదనంగా వ్యవసాయ బోర్‌వెల్స్‌లను కూడా బ్యాకప్ ప్రణాళికంగా సిద్ధం చేయాలన్నారు. పీడబ్ల్యూఎస్ మోటర్లు పైప్‌లైన్‌లు, పూర్తిగా పరిశీలించి 15రోజుల్లో అన్ని మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ నర్సింగరావు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, గ్రిడ్ ఈఈ పరమేశ్వరి, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఏఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ఉత్సాహంగా అంతర్రాష్ట్ర పశుబల పోటీలు

అయిజ : బహుమతుల దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అయిజ, ఫిబ్రవరి 22 : అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలపళ్ల విభాగం పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 16జతల వృషభరా జములు తరలొచ్చాయి. పోటీలను అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, బహుమతుల దాత, శ్రీరామ ట్రేడర్స్ అధినేత యుగంధర్‌రెడ్డి ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి రైతులు తరలొచ్చారు. అనంతరం పోటీల్లో గెలు పొందిన నగదు బహుమతులను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

పశుబల ప్రదర్శన విజేతలు ..

పశుబల ప్రదర్శన పోటీలో విజేతలను ఆలయ కమిటీ ప్రకటించింది. కర్నూల్ జిల్లా, కోడుమూరు మండలం, వెంకటగిరి గ్రామానికి చెందిన బీఎల్‌కే బుల్స్ వృషభరాజములు మొదటిస్థానంలో నిలువగా, కర్నూల్ జిల్లా కోడుమూరు మండలం, వెంకటగిరికి చెందిన బీఎల్‌కే బుల్స్ వృషభరా జములు రెండోస్థానంతో సరిపెట్టుకున్నాయి. జోగు ళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కవచుపాడు గ్రామానికి చెందిన వడ్డెమాన్ ఆంజనేయరెడ్డి మూడోస్థానంలో నిలువగా, నంద్యాల జిల్లా దోర్నిపాడు గ్రామానికి చెందిన బత్తుల బ్రదర్స్ నాలుగోస్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా సంజామల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి ఐదోస్థానంతో సరిపెట్టుకున్నాయని ఆలయ కమిటీ తెలిపింది.

నేడు న్యూకేటగిరి విభాగంలో పోటీలు

తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం న్యూకేటగిరి పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. పోటీలకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక రాష్ట్రం నుంచి వృషభరా జములు తరలిరానున్నట్లు పేర్కొంది.

ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం

అమరచింత, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని డీఎంఆర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్‌గా రితిక, డీఈవోగా అభినవ్, ఎంఈవోగా ఇలియాస్, ప్రధానోపాధ్యాయులుగా స్వప్న, పీఈటీగా శ్రీమంత్ ఉపాధ్యాయులుగా సాయి, చరణ్ వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ, ఉపాధ్యాయులు పద్మమ్మ, రాములు, హరిత, అనందలక్ష్మి, మాసుద్ పాల్గొన్నారు.

అమరచింత డీఎంఆర్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న చికెన్ వ్యాపారులు

బర్డ్‌ఫ్లూ పేరుతో కలకలం

- **తప్పుడు ప్రచారంతో పాట్టకొట్టొద్దంటున్న చికెన్ వ్యాపారులు**
- **మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన**

అమరచింత, ఫిబ్రవరి 22: ఆధునిక సాంకేతికత పెరిగే కొద్ది అసత్య ప్రచారాలు, అనర్థాలు పేట్రేగిపోతున్నాయి. సోషల్‌మీడియా ప్రభావం వల్ల ఎలాంటి వార్తయినా క్షణాల్లో వైరలై పోతున్నాయి. దీనిని కొందరు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. అసత్యపు వార్తలను వాట్సాప్ గ్రూపుల్లో పోస్టుచేసి వైరల్ చేస్తున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో వచ్చినదాన్ని కొన్ని సోషల్ మీడియా షాట్ న్యూస్ మేకర్ సంస్థలు వాటిని వార్తలుగా ప్రచురించగా, వాటిని కూడా విస్తృతంగా వైరల్ చేసేస్తున్నారు. ఇలాంటి ప్రచారం వల్లే ఆత్మకూరు పట్టణంలో దాదాపు 30మంది చికెన్ వ్యాపారులు దుకాణాలు మూసేసుకునే పరిస్థితి నెలకొన్నది.

రెండ్రోజుల కిందట పిన్నెం చెల్లోని ఓ పౌల్ట్రీఫా మ్‌లో 400 కోళ్లు మృతిచెందాయి. ఇది తెలిసిన కొందరు రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ ప్రవేశించిందంటూ ఇక్కడ ఫౌల్ట్రీలో మృతిచెందిన కోళ్ల ఫొటోలను జోడించి ఆత్మకూరులో బర్డ్‌ఫ్లూ పేరుతో ప్రచారం చేశారు. 400 కోళ్లకు బదులు 4000కోళ్లు అంటూ తప్పు ప్రచారం చేశారు. దీంతో ఈ వార్త కాస్త వైరలై రాష్ట్రస్థాయిలో కలకలం రేపింది. దీంతో అధికారులు వెంటనే చర్యలకు ఉపక్రమించారు. మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు సందర్శించి సంచలన నిర్ణయాలతో చర్యలు ప్రారంభించారు. కోళ్లు వాస్తవంగా మృతిచెందగా దేనికి మృతిచెందాయో తెలియని పరిస్థితుల్లో పశు సంవర్ధక శాఖ వైద్యాధికారులు వాటి నుంచి శాంపిల్స్ సేకరించారు. అనుమానం మాత్రమే వ్యక్తంచేసిన అధికారుల మాటలను సహితం వక్రీకరించి బర్డ్‌ఫ్లూ వ్యాపించిందంటూ మళ్లీ ప్రచారం చేస్తూ వార్తలను పోస్ట్ చేశారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ పట్టణంలోని చికెన్ వ్యాపారులందరికీ నోటీసులు జారీచేసి షాపులు మూసివేయించారు. దీంతో చికెన్ వ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎండలు పెరిగే కొద్ది పౌల్ట్రీ ఫామ్స్‌లో కోళ్లు మృత్యువాత పడడం సహజమేనని, ఏదో ఒక పౌల్ట్రీ ఫామ్‌లో ఏ కారణంగానో కోళ్లు చని పోతే తామెందుకు వ్యాపారాలు మూసేసుకోవాలంటున్నారు. కోళ్ల నుంచి సేకరించిన శాంపిల్స్ నివేదిక రాకముందే బర్డ్‌ఫ్లూ అని ఎలా నిర్ధారణ చేస్తారంటూ అడుగుతున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా కోళ్ల మృత్యువాతపై నిజనిర్ధారణ చేసుకొని వ్యాపారులు నష్టపోకుండా చేయాలని కోరుతున్నారు. ఈ బేరకు శనివారం మున